


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 02 మే 2025 : పేజీలు 8


## నీట్ అభ్యర్థులు
# నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:**

జిల్లాలో ఈ నెల 4న నీట్ యూజీ- 2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్టిఏ సూచించిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించి.. విజయవంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర .. మిగతా 2పేజీలో

## జిల్లాలో....
# సిఐలు బదిలీ



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:**

జిల్లాలో పలువురు సిఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. అందులో మైదుకూరు సిఐ శ్రీ హరిని కడప సిసిఎస్ 2 సిఐ గా బదిలీ చేశారు. సిసిఎస్ 2 సిఐ గా పని చేస్తున్న రెడ్డప్పను కడప తాలూకా సిఐగా బదిలీ చేశారు. కడప తాలూకా .. మిగతా 2పేజీలో

# అంతా.. గందరగోళం



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, టీచర్ల పునర్విభజనలో అయోమయం

వివాదాస్పద 117 జీవో అనంతరం పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, టీచర్ల పునర్విభజన విషయంలో గందరగోళం కొనసాగుతోంది. స్పష్టమైన మార్గదర్శకాలు చూపకుండానే జిల్లా విద్యాశాఖ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలలకు ఎస్జీటీల కేటాయింపులో అధికారులు తీవ్ర వివక్ష చూపుతున్నట్లు తెలుస్తోంది. మోడల్ ప్రైమరీ స్కూళ్లు, హైస్కూళ్లలోని ప్రాథమిక తరగతులకు ప్రతి పది మందికి ఒకరు చొప్పున టీచర్లను కేటాయించారు. అదే ఫౌండేషన్ స్కూళ్లు, బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి 30మందికి ఒక ఎస్జీటీని ఇవ్వడం ఎక్కడి హేతుబద్ధత అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైస్కూళ్లలో అయితే మరీ విడ్డూరంగా పది మందికే ఇద్దరు టీచర్లను కేటాయించడంలోని ఔచిత్యాన్ని టీచర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రాథమిక తరగతులు ఉన్న పాఠశాలలకు పేరు ఏదైనా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను కేటాయించాలని పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. 2లో

- కొన్ని ప్రాథమిక పాఠశాలలపై వివక్ష
- యూపీలకు ఎస్జీటీలే దిక్కు
- జిల్లా అధికారుల తీరుపై ఉపాధ్యాయుల గందరగోళం
- టీచర్ల హేతుబద్దీకరణలో లోపించిన సమతుల్యం




### యూపీలకు ఎస్జీటీలే దిక్కు..

ప్రాథమిక పాఠశాల్లో చదువుతున్న 6,7,8 తరగతుల విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్లు మాత్రమే బోదించనున్నారు. ప్రస్తుతం యూపీ స్కూళ్లలో పనిచేస్తున్న స్కూలు అసిస్టెంట్లను మిగులు టీచర్లుగా గుర్తించి వారిని అవసరం ఉన్న హైస్కూళ్లకు సర్దుబాటు చేయనున్నారు. జిల్లాలోని 150 యూపీ స్కూళ్లు, 50 పాఠశాలలు హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మిగిలిన యూపీ స్కూళ్లను యధాతథంగా కొనసాగించనున్నారు. మిగిలిన వాటిని బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా డౌన్లోడ్ చేశారు. హైస్కూళ్లలో 6, 7, 8 తరతగతులకు స్కూలు అసిస్టెంట్లు బోధిస్తుండగా యూపీ స్కూళ్లలో మాత్రం ఎస్జీటీలే పాఠాలు చెప్పనున్నారు. అదే యూపీ స్కూళ్లకు అరకొరగా ఎస్జీటీలను కేటాయిస్తున్నారు. 1 నుంచి 10 మందికి ఒక ఎస్జీటీ, 11 నుంచి 30 మందికి ఇద్దరు, 31 నుంచి 140 మందికి నలుగురు, 141 నుంచి 175 మందికి ఐదుగురు ఎస్జీటీలను కేటాయిస్తున్నారు. 30 మందిలోపు పిల్లలు ఉన్న యూపీ స్కూళ్లను పరిగణనలోకి తీసుకుంటే ఇద్దరు ఎస్జీటీలు 6, 7, 8 తరగతులకు ఒక్కోదానిలో ఏడు సబ్జెక్టులు బోధించడం సాధ్యమా! అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తామంటున్న ప్రభుత్వ ప్రకటనకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది.

## గాలి, వాన
# బీభత్సం



నెలకూలిన అరటి

లబోదిబోమంటున్న రైతులు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:**

ఒక సారిగా వాతావరణంలో మేఘాలు కమ్ము కొని వర్షంతో పాటు భారీ ఎత్తున గాలి వీచడంతో అరటి తోటలు నెలకూలడం జరిగింది. దీంతో అరటి పంట సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులతో వర్షం కురిసింది. దీంతో మండలంలోని వేంపల్లె, కుప్పాలపల్లె, నందిపల్లి, టి.వెలమవారిపల్లెతో పాటు ఆయా గ్రామాల్లో సాగు చేసిన అరటి పంట వందల ఎకరాల్లో నెలకూలింది. పంట చేతికి వచ్చే సమయంలో గాలితో కూడిన వర్షం కురవడంతో అరటి చెట్లు కిందపడి పోయినట్లు రైతు ఈశ్వరరెడ్డి, రామగంగిరెడ్డిలు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నిమ్మ చెట్లు కూడ గాలికి కూకటి వేళ్ళతో పైకి లేచినట్లు రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు. అరటి పంటకు ఎకరాకు రూ 2 లక్షలు పై చిలుకు పెట్టుబడి పెట్టి సాగు చేసినట్లు రైతులు .. మిగతా 2పేజీలో

## కమనీయం హరిహరాదుల
# కళ్యాణం



**వల్లూరు, మేజర్‌న్యూస్:**

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుష్పగిరిలో గురువారం స్వామివార్ల కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుము భక్తుల శివనామస్మరణతో కమనీయంగా సాగింది అమ్మవారు స్వామివార్లకు ముత్యాలతలంబ్రాలతో.. మిగతా 2పేజీలో

- కళ్యాణోత్సవాలను తిలకించి పులకించిన భక్తజనం
- స్వామివార్లకుగజవాహన సేవలు
- రంగురంగుల విద్యుత్ కాంతులతో పుష్పగిరి
- ముగిసినబండలాగుడు పోటీలు

# అంతా.. గందరగోళం

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:**

జిల్లాలో ఉపాధ్యాయుల హేతుబద్దీకరణపై గందరగోళం నెలకొంది. వివాదాస్పద 117 జీవో అనంతరం పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, టీచర్ల పునర్విభజన విషయంలో ఇంకా సందిగ్ధం కొనసాగుతోంది. పాఠశాల విద్యా శాఖ అధికారులు పూటకో నిర్ణయం తీసుకుంటూ ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలల ఏర్పాటు, టీచర్ల కేటాయింపులకు సంబందించి ఇప్పటికి మూడుసార్లు నిబంధనలు మారి పోవడంతో ఈ ప్రక్రియ ఒక కొలిక్కి రాలేదు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రారంభమైనప్పటికీ పాఠశాలలపై ఇంకా ఒక స్పష్టత కరువైంది. ఇంకా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, టీచర్ల పునర్విభజన ఖరారు కాలేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా నడుచుకుంటన్నామని జిల్లా అధికారులు చెబుతున్నారు తప్ప స్పష్టమైన ప్రభుత్వ మార్గదర్శకాలను మాత్రం బయటపెట్టడం లేదు. 117 జీవోను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో సంబరపడిన టీచర్లకు అనంతరం జరుగుతున్న పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. పాఠశాలలకు టీవర్లను కేటాయించడంలో హేతుబద్ధత లోపించిందని ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతుల పాఠశాలలకు టీచర్ల కేటాయింపులో వివక్షను వేలెత్తి చూపుతున్నారు. యూపీ స్కూ ళ్లకు సెకండరీ గ్రేడ్ ల కేటాయింపు పట్ల కూడా టీచర్లు భగ్గుమంటున్నారు. 3, 4, 5 తరగతులను తొలగిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కొన్ని హైస్కూళ్లలో 1 నుంచి 10 తరగతులు నిర్వహించేంచుకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

**పోస్టుల కేటాయింపులో వివక్ష**

ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు వివిధ పేర్లతో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక పాఠశాలలకు టీచర్ల కేటాయింపులో హేతుబద్ధత పూర్తిగా లోపించింది. ప్రభుత్వ మానస పుత్రికగా ఏర్పాటవుతున్న మోడల్ ప్రైమరీ స్కూళ్లు, హైస్కూళ్లలో 1 నుంచి 5 తరగతులకు టీచర్ల కేటాయింపులో చూపిన శ్రద్ధ ఇతర పాఠశాలల పట్ల ప్రదర్శించకుండా వివక్ష చూపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. 1, 2 తరగతులు ఉండే ఫౌండేషన్ స్కూళ్లకు 1 నుంచి 30 మంది పిల్లలు వరకు ఒక ఎస్టేట్, 31 నుంచి 00 మందికి ఇద్దరు ఎస్జీటీలను కేటాయిస్తున్నారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు ఉండే బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 1 నుంచి 20 మంది వరకు 1 ఎస్జీటీ, 21 నుంచి 60మంది వరకు ఇద్దరు ఎస్జీటీలను నియమిస్తారు. మోడల్ ప్రైమరీ స్కూళ్లకు 59 మంది విద్యార్థుల వరకు 1 ప్రైమరీ స్కూలు హెచ్ ఎం, మూడు ఎస్జీటీలను కేటాయిస్తున్నారు. 60 నుంచి 150 మంది విద్యార్థులు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూళ్లకు 1 ప్రైమరీ స్కూలు హెచ్‌ఎం, నలుగురు ఎస్జీటీలను ఇస్తున్నారు. 150 మంది పిల్లల తర్వాత ప్రతి 30మందికి ఒక ఎస్జీటీ అదనంగా కేటాయిస్తారు. ఎస్జీటీలు మిగులుగా ఉంటే 120 నుంచి 150 మందికి ఒక ఎస్జీటీని అదనంగా ఇస్తారు. ప్రైమరీ స్కూలు హెచ్‌ఎం పోస్టు లేని మోడల్ ప్రైమరీ స్కూళ్లకు మిగులుగా తేలుతున్న స్కూలు అసిస్టెంట్లను హెచ్‌ఎంలుగా నియమించనున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతులకు బేసిక్ ప్రైమరీ స్కూలు/మోడల్ ప్రైమరీ స్కూలు నిబంధనల ప్రకారం ఎస్జీటీలను కేటాయిస్తారు. హైస్కూళ్లలోని 1 నుంచి 5 తరగతులకు పది మంది వరకు పిల్లలకు ఇద్దరు ఎస్జీటీలు, 11 నుంచి 30 మందికి మూడు ఎస్జీటీలు, 31 నుంచి 40 మందికి నాలుగు ఎస్జీటీలను ఇస్తున్నారు. 40 మందిపైన ఉంటే ఒక పీఎస్హెచ్‌ఎం, నాలుగు ఎస్జీటీలను కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై జిల్లా అధికారులు ఇంకా తుది నిర్ణయానికి రాలేదని చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ, పాఠశాలల పునర్వ్యవస్థీకరణ గందరగోళం నెలకొంది.

**ఆందోళనకు సిద్ధపడుతున్న ఉపాధ్యాయ సంఘాలు...**

ప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో సంస్కరణల పేరుతో గందరగోళ పరిస్థితులను కల్పిస్తోందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామసుందర్ రెడ్డి ఆరోపించారు. ఈ రోజు ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యామసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణ విధానాలతో పాఠశాల విద్యకు నష్టం కలుగుతుందని తెలిపారు.

గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలు నెలకొల్పితే ఈ ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఒక్కో పాఠశాలకు ఒక్కోరకమైన విద్యార్థి ఉపా ధ్యాయ నిష్పత్తిని ప్రకటించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలగా కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానం చేయాలని, ప్రాథమి కోన్నత పాఠశాలలో ఆరు ఏడు తరగతులు ఉన్న చోట నాలుగు స్కూల్ అసి స్టెంట్ పోస్టులను మరియు 6,7,8. తరగతులు ఉన్న చోట 6 స్కూల్ అసి స్టెంట్ పోస్టులను జీఓ 55 ప్రకారం కొనసాగించాలని, ప్రాథమిక పాఠశా లలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, విధ్యా ర్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ఉన్నతపాఠశాలకు ప్రధానోపా ధ్యా యుడు, వ్యాయామోపాధ్యాయుడి పోస్టును మంజూరుచేయాలని, ఉన్నత పాఠశాలలో 45 మంది విధ్యార్థులు దాటితే రెండవ సెక్షన్ ను,ఆపైన ప్రతి 35 మందికి అదనపు సెక్షన్ ను ఎర్పాటు చేయాలనే పలు డిమాండ్లతో నిర సన చెపడుతున్నట్లు ఏపీటీఎఫ్ నేతలు చెబుతున్నారు.

# నీట్ అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు.

**నిషేధించబడిన అంశాలు...**

అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే ముందు అత్యంత సున్నితమైన మెటల్ డిటెక్టర్ల సహాయంతో ఏర్పాటు చేసిన విస్తృతమైన ఫ్రిస్కింగ్ నిబంధనలకు లోబడి అనుసరించాలి. అభ్యర్థులు ఈ క్రింది వస్తువులను పరీక్షా కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకెళ్లడానికి అనుమతించబడరు.ఏదైనా ప్రింటింగ్ పేపర్స్, బిట్స్, జ్యామితి/పెన్సిల్ బాక్స్, ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్, మొదలైన వస్తువులు. ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజర్, హెల్త్ బ్యాండ్ వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరాలతో పాటు.. వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగులు, బెల్ట్, క్యాప్ వంటి ఇతర వస్తువులు. ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్లెట్, కెమెరా, ఆభరణాలు/లోహ సంబంధిత వస్తువులు అలాగే... ఏదైనా ఆహార పదార్థాలు, ప్యాకింగ్ వస్తువులు, వాటర్ బాటిల్ మొదలైనవి. మైక్రోచిప్, కెమెరా, బ్లూటూత్ పరికరం వంటి కమ్యూనికేషన్ పరికరాలను దాచడం ద్వారా అనైతిక మార్గాల కోసం ఉపయో గించగల ఏవైనా ఇతర వస్తువులు. స్క్రీనింగ్ తర్వాత, ఏ అభ్యర్థి అయినా అటువంటి అనుమానాస్పద వస్తువును, పరికరాన్ని తీసుకువెళుతున్నారని కనుగొనబడితే.. పరీక్షా హాల్‌లోకి నిరాకరించడం జరుగుతుంది.

**డ్రెస్ కోడ్ తప్పని సరి..**

నీట్ (యుజి) - 2025 పరీక్షకు హాజరయ్యే ఎన్టిఎ నిబంధనల మేరకు ఈ క్రింది డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా అనుసరించాలి. ఎక్కువ అలంకరణతో ఉన్న నిండైన దుస్తులు మరియు/లేదా పొడవాటి స్లీవ్‌లు అనుమతించబడవు. పరీక్షా కేంద్రంలో సంప్రదాయ/ సంప్రదాయ దుస్తులలో వచ్చిన వారికి చివరి రిపోర్టింగ్ సమయానికి కనీసం ఒక గంట ముందు సంబంధించిన వస్తువులను అప్పగించాలి. అభ్యర్థికి ఎటువంటి అసౌకర్యం లేకుండా సరైన ఫ్రిస్కింగ్ చేయడం జరుగుతుంది. పరీక్ష హాలులోకి చెప్పులు, తక్కువ మడమలతో చెప్పులు అనుమతించబడతాయి తప్ప షూస్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవు. అనివార్యమైన (వైద్య, మొదలైనవి) పరిస్థితుల కారణంగా ఏదైనా సమస్యలు ఉంటే, అడ్మిట్ కార్డులు జారీ చేయడానికి ముందు ఎన్‌టీఏ యొక్క నిర్దిష్ట ఆమోదం తీసుకోవాలి. అభ్యర్థులు ఎన్‌టిఎ జారీ చేసిన సూచనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. పరీక్షను నిర్వహణ స్క్రీనింగ్ సమయంలో మహిళా అభ్యర్థులకు మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రమే క్లోజ్డ్ ఎన్‌క్లోజర్ స్క్రీనింగ్ జరుగుతుంది. అభ్యర్థులు తమ వెంట పాస్పోర్ట్ సైజు ఫోటో అతికించిన అడ్మిట్ కార్డుతో పాటు.. మరొక పాస్పోర్ట్ సైజు ఫోటోను.. పొందుపరిచిన ప్రొఫార్మా ప్రకారం హాజరు షీట్లో అతికించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ వెంట ఖచ్చితంగా ఒక ఒరిజినల్ ఐడెంటిటీ ప్రూఫ్ కార్డు, అలాగే పిడబ్ల్యుబిడి అభ్యర్థులు సర్టిఫికేట్ తీసుకువెళ్లాలి. అలాగే.. ఒక పోస్ట్ కార్డ్ పరిమాణం (4- 6)తో తెల్లని బ్యాక్ గ్రౌండ్ కలిగిన ఫోటోను ముందుగా డౌన్‌లోడ్ చేసిన ప్రొఫార్మాలో అతికించి అడ్మిట్ కార్డుతో జత చేయాలి.

**తప్పకుండా పాటించాల్సిన అంశాలు...**

అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో పరీక్షా రోజున ఈ క్రింది పత్రాలను మాత్రమే తీసుకురావాలి. అలా తీసుకురాలేని అభ్యర్థులు పరీక్షలో కూర్చునేందుకు అనుమతించబడరు. అధీకృత ఫోటో ఐడిలలో ఏదైనా ఒరిజినల్ పాన్ కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటరు ఐడి/పాస్‌పోర్ట్/ఆధార్ కార్డ్/రేషన్ కార్డ్/క్లాస్ 12 అడ్మిట్ కార్డ్ ఛాయాచిత్రంతో/ప్రభుత్వం జారీ చేసిన ఇతర చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడి వంటి కార్డులను తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు.

# జిల్లాలో సిఐలు బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

సిఐ వెంకటేశ్వర్లు విఆర్‌కు బదిలీ చేశారు. ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సిఐ రమ ణారెడ్డిని మైదుకూరు అర్బన్ సీఐగా నియమించారు. అన్న మయ్య జిల్లా వీఆర్‌లో ఉన్న రియాజ్ అహ్మద్ ను ఫ్యాక్షన్ జోన్ సిఐ గా బదిలీ చేశారు. కడప వీఆర్‌లో ఉన్న వెంకట కుమార్‌ను కడప ఫ్యాక్షన్ జోన్ సిఐగా బదిలీ చేశారు. వెంటనే సంబంధిత స్టేషన్ లలో రిపోర్ట్ చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# గాలి, వాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)



తెలిపారు. ఒక వైపు ధరలు పడి పోవడంతో పాటు మరో వైపు ప్రకృతి కనకరించక పోవడంతో రైతులకు నష్ట కలిగిందని తెలిపారు. 5 ఎకరాల పోలం కౌలుకు తీసుకొని రూ 15 లక్షలు ఖర్చు చేసి వేంపల్లె పోలంలో అరటి సాగు చేసినట్లు కౌలు రైతు ఈశ్వరరెడ్డి తెలిపారు. అరటి పంట కోతకు వచ్చే దశలో భారీగా గాలి వీచడంతో కాయలు గల అరటి చెట్లు కిందపడి పోయినట్లు రైతు రమణారెడ్డి చెప్పారు. అకాల వర్షంతో తీవ్రమైన పంటకు నష్టం వాటిల్లింది. అలాగే పలు చోట్ల చెట్లు విరిగి పడడంతో పాటు మామిడి కాయలు రాలి పోయాయి. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# కమణీయం హరిహరాదుల కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

పెళ్లి తంతును నిర్వహించారు, పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ అభినోదాండ విద్యా శంకర భారతి స్వాముల ఆధ్వర్యంలో ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు, రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది లక్ష్మీ చెన్నకేశవ గోవిందా అంటూ మహిళా భక్తులు నీరాజనాలు పలికారు, పుష్పగిరి పుణ్యక్షేత్రంలో వెలిసి ఉన్న శ్రీకామాక్షి సమేత వైద్యనాథేశ్వరుడు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవునికి సతీ సమేతంగా కళ్యాణం నిర్వహించడం ప్రత్యేకత ఈ కళ్యాణోత్సవాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు తరలివచ్చారు, హరిహరాదుల కళ్యాణోత్సవాలు కొండా దిగువ పైన తిలకించిన భక్తజనం భక్తి పరవశంతో మునిగిపోయారు, కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామి వార్ల నిత్య హోమాలు పూజలు యధావిధిగా అర్చకులు కొనసాగించారు, రాత్రి స్వామి వార్ల గజవాహన సేవలు ఆలయ మాడవీధుల్లో అత్యంత వైభవంగా ఉత్సవాలు జరిగాయి, రంగు రంగుల విద్యుత్ కాంతులతో పుష్పగిరి పుణ్యక్షేత్రం విరాజిల్లింది వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తును నిర్వహించారు..

**పోటా పోటీగా జరిగిన బండలాగుడు పోటీలు**

**కడప జిల్లా వృషభరాజములకు ప్రథమ బహుమతి**

పుష్పగిరి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరడ సేవ రోజున రాత్రి పెడ్ లైట్స్ విద్యుత్ కాంతులతో ఓల్డ్ కేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలు పోటా పోటీగా జరిగాయి, ఈ పోటీల్లో కడప జిల్లా రాజువారి పేట శ్రీకాంత్ రెడ్డి వృషభరాజములు ప్రథమ స్థానంలో నిలిచి రూ60,116 వేలు గెలుచుకున్నాయి, రెండవ స్థానంలో అనంతపురం జిల్లా రేగడి కొత్తూరు, నారాయణస్వామి కొత్తపల్లెబు గౌతమ్ రెడ్డి వృషభరాజములకు బహుమతి రూ40,116 వేలు, మూడవ స్థానంలో అనంతపురం జిల్లా వరదాయపల్లె శ్రీరాములు వృషభరాజములు రూ20,116వేలు, నాలుగవ బహుమతి కడప



జిల్లా గోసులవారిపల్లె వెంకటరమణారెడ్డి వృషభరాజములు రూ10,116 వేలు, ఐదవ స్థానంలో కడప జిల్లా రంగసాయి పల్లె మార్తాల వెంకటసుబ్బారెడ్డి వృషభరాజములు రూ8,116 వేలు, ఆరవ స్థానంలో కడప జిల్లా రాజుల పేట రమణయ్య వృషభరాజములు రూ5,116 వేలు, ఏడవ స్థానంలో నంద్యాల జిల్లా చాగలమర్రి మౌలాలి వృషభరాజములు రూ3,116 వేలు, బహుమతులు గెలుపొంది ఈ బహుమతులను వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, నిమ్మకాయల శివశంకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమణారెడ్డిల చేతుల మీదుగా అందజేశారు, ఈ బహుమతి ప్రధానోత్సవంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివారెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్, కృష్ణయ్య, మల్లికార్జున రెడ్డి, యర్రమాచు రామ సుబ్బారెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి, ధూళి రవి, మిట్ట సుబ్బిరెడ్డి, కల్లూరి ఓబులరెడ్డి, గాడికోట సుధాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకట సుబ్బయ్య, మామిళ్ళ చెన్నారెడ్డి, కల్లూరు మధుసూదన్ రెడ్డి, కోప్పుల చిట్టిబాబు, మద్దూరి సురేష్, సుబ్బయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సై కృష్ణయ్య కడప డిసీఆర్బికి బదిలీ

ఎస్సైగా ప్రజాభిమానాన్ని చురగొన్న వైనం



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** చక్రాయపేట మండలంలో నిర్వవర్తిస్తూ బదిలీపై వెళ్తున్న ఎస్సై కృష్ణయ్య ను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.. తొలుత వారికి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్ కు నిర్వచనం తెలిపారని కొనియాడారు. చక్రాయపేట ప్రజల ఆదరాభిమానాలు పొందారని అన్నారు.ప్రజల మనిషిగా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లోమడ భాస్కర్ రెడ్డి (%వాదీ=%), పట్టెం అశోక్ ,గడ్డంవారి పల్లి శంకర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి ,క్రిష్ణగిరి రమేష్, లోమడ రవీంద్రారెడ్డి, యోగిస్వర్ రెడ్డి,శ్రావణ్ కుమార్ రెడ్డి,సుబ్బారెడ్డి, వెంకట్రామి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వీరభద్ర నాయుడు, నరసింహులు,నీటి సంఘం ఛైర్మెన్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విమానగోపురం పై పిడుగు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లి లోని ఎద్దుల కొండపై ఉన్న వృషభ చలేశ్వర స్వామి ఆలయ విమాన గోపురం పై పిడుగు పడింది. బుధవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి గాలిగోపురం పై పిడుగు పడటంతో పాక్షికంగా దెబ్బతింది. గాలిగోపురం పై ఉన్న దేవతామూర్తుల విగ్రహాలు నేలరాలాయి. ఆలయ అర్చకులు హరి జరిగిన సంఘటనను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ ఈవో విశ్వనాథరెడ్డి వృషభచలేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించి పిడుగుపాటుకు దెబ్బతిన్న గాలిగోపురాన్ని పరిశీలించారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

## కేసు నమోదు చేసిన సీఐ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లె గ్రామ సమీపంలో అగ్రహారం -కొండు గారి పల్లె రోడ్డులో రోడ్డుకు ఎడమ వైపున తెలుగంగ కాలువ ఒడ్డున వేపచెట్టుకు చీరతో గుర్తు తెలియని వ్యక్తి ఉరివేసుకొని చనిపోయినట్లు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. అక్కడ శవాన్ని అడవి జంతువులు లాగి కిందకు పడేశాయని, శరీరం గుర్తుపట్టని విధంగా కుళ్ళిపోయి ఉందన్నారు. ఇది జరిగి దాదాపు 20 రోజులు పైబడి ఉన్నట్లు సమాచారం. శవంపై ఎర్రని రంగు షర్టు, గళ్ళలుంగీ ఉన్నాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. శవాన్ని గుర్తుపట్టినవారు ఎస్.ఐ. 9121100631, సీ.ఐ. 9121100630 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# దువ్వూరు మండలం లో 94 శాతం పింఛన్లు పంపిణీ : -ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలం లో7185మంది ఉండగా గురువారం సాయంత్రం వరకు 6801మందికి పంపిణీ కార్యక్రమం చేపట్టగా 94.66% పూర్తి చేశామని ఎంపీడీవో సి. రామకృష్ణ తెలిపారు. మండలంలో 126 మంది సచివాలయ సిబ్బంది చేత పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కొన్నిప్రాంతాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంను పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.అయితే పలు కారణాలవల్ల దూర ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి రెండు రోజుల లోపల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# ఎంపి అవినాష్ రెడ్డి గతంలో మీరు ఏమి చేశారో గుర్తు తెచ్చుకోని మాట్లాడండి

## ఎంపీ అవినాష్ రెడ్డికి ధీటుగా సమాధానం ఇచ్చిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఎంపీ అవినాష్ రెడ్డి గతంలో మీరు ఏమి చేశారో గుర్తు తెచ్చుకోని మాట్లాడండి. ,లిక్కర్ స్కాములో 3 వేల కోట్లు దోచుకున్నారు దానిలోదే తీసి ఇస్తున్నారు సొంతంగా చేతి గుండా ఏమి ఇవ్వలేదు. ఏది ఏమైనా రైతులకు ఇస్తున్నారు మీ పార్టీ పరంగా స్వాగతిస్తున్నను.అదే విదంగా మిమ్మల్ని నమ్ముకొని వర్క్ చేసిన కాంట్రాక్టర్లకు కూడా నిధులు ఇవ్వండి .3 వేల కోట్లలలో ఒక కోటి ఏమి కాదు కాబట్టే ఇస్తా చేతులు దులుపుకుంటున్నారు. గతంలో మీ అన్న అధికారంలో లేనప్పుడు ఇదే నలుపురెడ్డి పల్లె గ్రామంలో అరటి పంట దెబ్బ తిన్నప్పుడు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి అది ప్రభుత్వం చెయ్యాలి అని అన్నాడు ఆ వీడియో మీడియాకు చూపించి జగన్ తీరును ఎండగట్టారు, పులివెందులలో 30 వేలు మెజార్టీ తగ్గింది ఇక్కడ ఎదురుగాలి విస్తుంది అని భయపడే ఇప్పుడు పులివెందుల రైతుల మీద కపట ప్రేమను చూపిస్తున్నాడు అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా డబ్బు వస్తుంది కాబట్టే పులివెందుల ప్రజల సమస్యలు పట్టలేదు ఇప్పుడు ఎదో సొంతంగా చేతిగుండా ఇస్తున్నామని చెప్పుకోవడం కాదు, మీ ఫ్యామిలీకి రాజకీయంగా భిక్ష పెట్టింది లింగాల మండలమే మీరు లింగాల మండల అరటి రైతులకు మీరు దోచుకున్న లిక్కర్ వాటిలో 50% ఇచ్చిన కూడా లింగాల మండల రుణం తీరదు, అరటి కోల్డ్ స్టోరేజ్ గురించి మాట్లాడుతూన్న అవినాష్ రెడ్డి1978 నుంచి మీ కుటుంబమె కదా ఉన్నది రెండుసార్లు సీఎంగా చేశారు ఎంపీగా మూడోసారి అయ్యావు ని పలుకుబడి ఉపయోగించి దానిని పూర్తి చేయండి అది చేయరు,మేము ఇప్పటికే టెండర్లు పిలిచాం త్వరలోనే పెండింగ్ లో ఉన్న కోల్డ్ స్టోరేజ్ ను పూర్తి చేస్తామన్నారు, ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పింది హెక్టర్ కి 35 వేలు మొక్కలు నాటుకోవడానికి హెక్టర్ కి 75 వేలు ఇస్తామని మా సీఎం చంద్రబాబు చెప్పారు ఇచ్చిన హామీని మేము నెలబెట్టుకుంటాం. గతంలో ఇన్సూరెన్స్ లేదు అరటి పంటలకు కూటమి ప్రభుత్వం వచ్చాక అరటికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఇన్సూరెన్స్ త్వరగా వచ్చేందుకు ఎంపీ హెూదాలో ఆవినాష్ రెడ్డి కృషి చేయాలి అది చేయడు ఇన్సూరెన్స్ త్వరగా వచ్చేందుకు రండి కలిసి ఇన్సూరెన్స్ అధికారులను కలిసి రైతులకు ఇన్సూరెన్స్ వచ్చేలా పోరాటం చేద్దాం అని హితువు పలికారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి కారణజన్ముడు అటువంటి మహనీయుడు పెరు ఉన్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పెరు మార్చి వైస్సార్ గారి పెరు పెట్టారు ఆరోజు తెలియదా ఆరోజు ఎందుకు చెప్పలేదు మీ అన్నకు మనం చేస్తుంది తప్పు అని .మేము ఎక్కడ వైస్సార్ పెరు తీసివేయ్యలేదు వైస్సార్ జిల్లాగా ముందు ఉన్నది దానిని వైస్సార్ కడపజిల్లాగా మాత్రమే చేశారు మీ అన్నలగా మేము ఎప్పటికి చేయము. జలజీవన్ అనేది ముమ్మాటికీ మేమె పూర్తి చేశాం జలజీవన్ అనేది మున్సిపాలిటీకి లేదు మా సీఎం గారికి చెప్పి పెండింగ్ లో ఉన్న 160 కోట్ల బిల్లులు చెల్లించి జలజీవన్ ను పూర్తి చేశాం.మీ ఫ్యామిలీ నుంచి రెండుసార్లు సీఎం అయ్యారు త్రాగు నీటి ఎద్దడిని తీర్చలేకపోయినందుకు సిగ్గుపడండి .గతంలో మట్కాజూదం డబ్బులతోనే మీరు ఫ్లెక్సీలు కట్టుకున్నారు అన్న విషయం అందరికీ తెలుసు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల మండలం నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం రాజుపాలెం గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి నాయకుడు జాన్‌బాబు సోదరుడు సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. ఇది తెలిసిన వెంటనే బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థించడం జరిగింది..అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్, పోరుమామిళ్ల జడ్.పి.టి.సి ముత్యాల ప్రసాద్, రాజుపాలెం సర్పంచ్ రామకృష్ణా రెడ్డి,జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,శివ కలసపాడు మండల ఉపాధ్యక్షులు అన్నా రెడ్డి విజయభాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సిపి నాయకులకు పరామర్శ

కార్యకర్తలకు అండగా ఉంటా - ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** మండలంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పర్యటించారు కుప్పం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ ఆలయంలో కుంభాభిషేక మహెూత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..అనంతరం సురభి గ్రామ సర్పంచ్ బయనబోయిన రవనమ్మ అనారోగ్యం తో బాధపడుతున్న విష్యం తెలుసుకొని ఆమె ను తన స్వగృహం లో పరామర్శించారు. అనంతరం ఇటీవల కాలంలో టిడిపి కార్యకర్తల దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి పార్టీ ఉపాధ్యక్షుడు రాంబాబును పరామర్శించి దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై దాడులు చేస్తే ఇక మీదట సహించేది లేదని కార్యకర్తల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయనతో పాటు మండల అధ్యక్షుడు బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి ,జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయ రెడ్డి, మడక శంకర్ రెడ్డి లోమడ రామాంజనేయరెడ్డి లొమడ జనార్దన్ రెడ్డి, సూరి రెడ్డి,చెన్నారెడ్డి ,శ్రీనివాసులు,ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సభాపతి నాయుడు, వెంకటసుబ్బయ్య, శ్రీధర్ రెడ్డి,గంగయ్య , మొపూరి అశోక్ రెడ్డి, సుబ్బిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, గఫూర్ లతో పాటు పార్టీ శ్రేణులు ఉన్నారు.

# పెద్ద ఎత్తున కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం, అన్నదానం సేవా కార్యక్రమాలు



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండల ప్రముఖులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి. అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధులు డాక్టర్ మధుసూదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముద్దనూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అనేకమంది తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రెడ్డి తో పాటు మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇక్కడికి విచ్చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం జరిగింది. మధుసూదన్ రెడ్డి సోదరుడు కటిక రెడ్డి సుధాకర్ రెడ్డి ఇక్కడికి విచ్చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే మధుసూదన్ రెడ్డి సోదరి ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతమ్మ, మసూదన్ రెడ్డి కుమారుడు గుణవంత్ రెడ్డి లు జన్మదిన కార్యక్రమానికి హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కటిక మధుసూదన్ రెడ్డి ఇంటి వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అనేకమంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. దీంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే స్థానిక పాత బస్టాండ్ లో స్థానికులకు అలాగే ప్రయాణికులకు మజ్జిగను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కటిక మదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మాసాగర్‌లో జారి పడి వ్యక్తి మృతి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, బ్రహ్మంగారి మఠం లో నిర్మించిన బ్రహ్మాసాగర్ లో వేణు గోపాలాచారి (60) సంవత్సరాల వృద్దుడు కాలు జారి పడి చనిపోయాడు. వివరాలలోకి వెళితే తమిళ నాడు రాష్ట్రం వశూరు కు చెందిన కొంతమంది దైవదర్శనాలకు బయలు దేరి, బ్రహ్మంగారి మఠం చేరుకున్నారు. శ్రీ వీరబ్రేంద్రస్వామి స్వామిని దర్శించుకున్న తరువాత, బ్రహ్మ సాగర్ చూడటానికి వెళ్లి, మృతుని బంధువులు, పిల్లలు, మనువల్లు, మనువరాళ్ళతో కలిసి స్నానం చేయడానికి నీళ్లలోకి దిగాడు... అయితే కాలుజారి పడి నీళ్లలో మునిగి పోతున్నా కూడా ఏమి చేయలేక తమ కుటుంబ సభ్యులు ఏడుస్తూ చూస్తూ ఉన్నారు. తన కుటుంబ పెద్ద తమ కళ్ళ ముందరనే ప్రాణాలు వదులుతుంటే వారి భాద వర్ణనాతీతం. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ తమ సిబ్బందితో కలిసి. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చి, గజ ఈతగాళ్లతో మృతుని నీల్లలోనుండి బయటకు తీశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాక్టర్ ఢీ కొని యువకుడు దుర్మారణం



చెన్నూరు, మేజర్‌న్యూస్: ట్రాక్టర్ ఢీ కొని యువకుడు దుర్మారణం చెందిన ఘటన మండలంలోని చిన్నమాచుపల్లి వద్ద కడప కర్నూలు జాతీయ రహదారిపై గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నూరు కొత్త గాంధీనగర్ చెందిన మూర్తి (16) అనే యువకుడు తన సొంత పనుల నిమిత్తం చిన్నమాచుపల్లికి వెళ్లి తన పనులు ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో జాతీయ రహదారి దాటుతుండగా కడప వైపు నుండి వేగంగా వస్తున్న ట్రాక్టర్ యువకుని ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎం చంద్రబాబును కలిసిన కడప డిసిసిబి చైర్మన్

### మంచూరి సూర్యనారాయణ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గానికి పేదల సేవలో కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డితో కలిసి వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు తనపై నమ్మకంతో కడప డిసిసిబి చైర్మన్‌గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డిని భుజం తట్టి అభినందించారు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మీరు చేపట్టిన పదవికి వన్నె తేవాలని సూచిస్తూ అభినందించారు ఈ కార్యక్రమంలో బొజ్జ రోసన్న , అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనువాసుల రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### భర్త మరణించడంతో

## భార్యకు పెన్షన్ అందజేత

కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని సావిశెట్టి పల్లె గ్రామానికి చెందిన పచ్చినీళ్ల శేఖర్ అనే వ్యక్తి గత నెలలో అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.. భర్త మరణించడంతో మరుసటి నెలలోనే భార్య కు పెన్షన్ మంజూరు చేశారు.. గురువారం టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితురాలికి పెన్షన్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో పెన్షన్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు పడే వారన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, జగ దీశ్వర్ రెడ్డి, పెద్దులపల్లి జోజప్ప, సల్మాన్, సత్య రాజ్, ఓబయ్య, యోహాను,విజయ రాజ్, మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అట్లూరులో ఈదురు గాలులతో వర్ష బీభత్సం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలో గురువారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో దాదాపు గంటన్నర పాటు ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో పడిన వర్షానికి మండల వ్యాప్తంగా పలుచోట్ల చెట్ల కొమ్మలు, భారీ వృక్షాలు విరిగిపడి రహదారులకు అడ్డంగా మారాయి రాత్రి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి విద్యుత్తు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొన్నారు చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు కరెంటు లేకపోవడంతో గ్రామాలలో ఇబ్బందులు పడ్డారు మండల వ్యాప్తంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూడా నేలకు ఓరిగాయని ప్రజలు చర్చించుకుంటున్నారు రైతులు పంటను నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడొచ్చుని పలువురు రైతులు వాపోతున్నారు

## టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసిన కడప డిసిసిబి చైర్మన్ - మంచూరి సూర్యనారాయణ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి గురువారం కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి , కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలను వారినివాసంలో శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు డిసిసిబి చైర్మన్ నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మంచూరి సూర్యనారాయణ రెడ్డికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనువాసుల రెడ్డి , పోరుమామిళ్ల టిడిపి నాయకుడు చెరుకూరి రవి, గురు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఖోఖో కెప్టెన్‌గా కే.వీరేష్



కమలాపురం మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలో ఇంటర్ జూనియర్ కళాశాల చెందిన వీరేష్ ఆంధ్ర కోకో జట్టు కెప్టెన్ గా ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కే. వీరేష్ విద్యార్థి గత నెల 20 నుండి 23 వరకు చిత్తూరు జిల్లా లోని పుత్తూరు జూనియర్ కళాశాలలో 68వ ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఈనెల 2 నుంచి 5 వరకు ఢిల్లీలోని తయంగా రాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించే 68వ ఎజిఎఫ్ అండర్ 19ఖో ఖో జాతీయ పోటీలకు మరియు ఆంధ్ర కెప్టెన్ గాను ఎంపిక అయ్యాడని ఆయన తెలిపారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి కళాశాల పిడి ఖాదర్ రెడ్డి మరియు ఆంధ్ర టీం కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు

## భారత సైన్యానికి అధికారాలు ఇవ్వడం సంతోషాదాయకం

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పాకిస్తాన్ పై యుద్ధం చేయుటకు ప్రధాని నరేంద్ర మోడీ భారత త్రివిధ దళాధిపతులకు సర్వాధికారాలు ఇవ్వడం, దానికి ప్రతిపక్షాలన్నీ మద్దతు తెలపడం భారతదేశంలోని ప్రజలందరూ హర్షిస్తున్నట్లు మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి తెలిపారు. భారత్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఎన్నిసార్లు దాడి చేసినను మన ప్రభుత్వం సహనం పాటించడం జరుగుతుందని అలా కాకుండా గట్టిగా సమాధానం చెప్పి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. పాకిస్తాన్ లోని రైల్వే మంత్రి మావద్ద 130 అను బాంబులు ఉన్నాయని చెప్పడం, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె పంజాబ్ ముఖ్యమంత్రి మాపై యుద్ధానికి వస్తే ఒకటికి పది సార్లు భారత్ ఆలోచించుకోవాలని హెచ్చరించడం, అలాగే బెనర్జీ భుట్టో కుమారుడు బిలాల్ భుట్టో సింధు జలాలను ఆపితే రక్తం ఏరులై పారుతుందని భారత్ ను భయపెట్టే విధంగా మాట్లాడడం చూస్తుంటే మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. ప్రపంచంలో చైనా టర్కీ తప్ప ఏ దేశము సపోర్టు చేయకపోయినను ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి ఉమర్ అబ్దుల్లా హైదరాబాద్ ఎంపీ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ శశిధర్ లు కూడా పాకిస్తాన్ అంతు చూడాలని బాహటంగా చెప్పడం జరుగుతుందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని, భారత్ విజయం సాధించాలని భారత త్రివిధ విగ్రహాలకు యావత్ భారతదేశం జై కొడుతుందని ఆయన అన్నారు.

## ప్రధానమంత్రి మోడీ సభకు తరలి వెళ్లిన కూటమి కార్యకర్తలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు దువ్వూరు మండలం నుంచి ఎన్డీఏ కూటమి కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. గురువారం రాత్రి 8 గంటలకు రెండు బస్సులలో కూటమి కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఎంపీడీవో రామకృష్ణ, తహసిల్దార్ అక్బల్ బాషా, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి జెండా ఊపి బస్సులు బయలుదేరాయి. వీరికి రాత్రి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పట్టణ టిడిపి ఇంచార్జి పాపినేని రాంబాబు, టిడిపి నాయకులు గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, శెట్టి నాగరాజు యాదవ్, పోలు రామ మోహన్ రెడ్డి, భూమిరెడ్డిపల్లి జయరామిరెడ్డి, ములక వీర రాఘవ యాదవ్, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి మూడు రోజుల పాటు ఏకోపల్లెలో శ్రీగంగమ్మ, శ్రీ అంకాలమ్మ, శ్రీ చౌడేశ్వరి తల్లి ఆశీర్వాదములతో

# శ్రీ పాలేటి గంగజాతర (ఆవుల పబ్బము) ... ఆలయ కమిటీ



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఏకోపల్లి గ్రామంలో రేపు ఎల్లుండి గంగమ్మ జాతర (ఆవుల పబ్బం) నిర్వహిస్తున్నట్లు ఏకోపల్లె గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీ జటాపలి నుండి అవతరించిన ఆదిశక్తి పరాశక్తి జగజ్జనని లోకమాత, లోకపావని అయిన ఆ గంగాభవాని మరియు అంకాళమ్మ మరియు చౌడేశ్వరీ దేవి జాతర చేయుటకు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఏకస్తులై నిర్ణయించినారు.

నేటి నుంచి మూడు రోజులపాటు అనగా శుక్రవారం, శనివారము, ఆదివారము తిరుణాలను కనులారా వీక్షింది ఆ తల్లి దీవెనలకు పాత్రులై, తీర్థప్రసాదములు స్వీకరించవలసినదిగా కమిటీ సభ్యులు తెలిపారు. నేడు శుక్రవారం ఉదయం 8 గంటలకు గ్రామ దేవతలకు పూజలు జరుగును. ఉదయం 10 గంటలకు బొల్లేవు గ్రామ ప్రవేశము జరుగును.మధ్యాహ్నం 3 గంటలకు రతి ముగ్గు వేయుట అమ్మవారికి అలంకరణ, కలశస్థాపన పలావలి జరుగును. రాత్రి 9గంటలకు పెద్ది రాజు కథ చెప్పబడును. మూడవ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు శిద్ధ భుక్తియాగం జరుగును. ఉదయం 9 గంలకు పుట్ట బంగారు తెచ్చుట. ఉదయం 10 గంటలకు పొంగుపాల యాగం జరుగును. సాయంత్రం 4 గంటలకు శమీ వృక్ష యాగం జరుగును. సాయంత్రం 6 గంటలకు బొల్లేవుల గ్రామోత్సవం జరుగును. రాత్రి 9గంటకు గంగమ్మ వేషధారణ జరుగును. రాత్రి 10 గంటలకు గంగా కాటమ రాజు కథ తెల్లవారుజామున వరకు చెప్పబడును. 4వ తేదీ వ తేది ఆదివారం ఉదయం 5 గంలకు పాలేటి యాగం జరుగును. ఉద యం 6గంటలకు గ్రామ బోనాలు తీయుట, సాయంత్రం 4గంటలకు మద్ది మాను యాగం. జీరేయుని కథ. సాయంత్రం 5గంలకు ఆవుల సందేరం జరుగును తదుపరి 6గంటకు దీవెనబం డారం ఇవ్వబడును అని గ్రామ పెద్దలు తెలిపారు. శనివారము రాత్రి 7-00 గంటలకు అన్నదానము జరుగును అని గ్రామపెద్దలు తెలిపారు. ఆలయ ధర్మకర్త లు క్రీస్తుశేషులు పంగా సుబ్బరాయుడు, క్రీస్తు శేషులు పంగ రెడ్డమ్మ గ్రామ పెద్దలు తెలిపారు. కథకులు లక్ష్మీనారాయణ, కేశవ బృందం పాల్గొన్నారు.

# రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ జన్మదిన వేడుకలు

## 200 మందికి అల్పాహారం ఏర్పాటు



పులివెందుల మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ జన్మదిన సంద ర్భంగా గురువారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ హాజరై జన్మదిన కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసూల్ ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రసూల్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేసే మంచి నాయకుడు అన్నారు. కష్టపడి పనిచేసే వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 200 మందికి మాంసాహారంతో కూడిన అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వీరారెడ్డి, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, కో ఆప్షన్ ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, జస్వంత్ రెడ్డి (నాని) శేఖర్ నాయుడు, సంపత్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సై కృష్ణయ్య కడప డిసీఆర్బికి బదిలీ



చక్రాయపేట మేజర్ న్యూస్: చక్రాయపేట మండలంలో నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్తున్న ఎస్సై కృష్ణయ్యను తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తొలుత వారికి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందిం చారన్నారు. అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్‌కు నిర్వచనం తెలిపారని కొనియాడారు. చక్రాయపేట ప్రజల ఆదరాభి మానాలు పొందారని అన్నారు. ప్రజల మనిషిగా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లోమడ భాస్కర్ రెడ్డి, పట్టెం అశోక్, గడ్డంవారిపల్లి శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, క్రిష్ణగిరి రమేష్, లోమడ రవీంద్రారెడ్డి, యోగిస్వర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట్రామి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీరభద్ర నాయుడు, నరసింహులు, నీటి సంఘం ఛైర్మెన్ రమణా రెడ్డి పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ బిషప్‌లు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరు మామిళ్ల పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు వైద్యరంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, చెరగని చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తున్న శ్రీపూజ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కొమ్మినేని షెనాయ్ డాక్టర్ కొమ్మినేని లతాదేవి ఏకైక పుత్రిక డాక్టర్ పూజ వివాహ మహోత్సవానికి కడప, నెల్లూరు, ఖమ్మం బిషప్ పాల్ ప్రకాష్, ఎండి ప్రకాష్, సగిలి ప్రకాష్, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌సుధ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి, జడ్పీటీసీలు సత్యనారా యణరెడ్డి, ముత్యాల ప్రసాద్, సర్పంచులు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి పోరు మామిళ్ల మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి శారదమ్మ, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# కార్మికులు హక్కుల కోసం పోరాటాలు చేయాలి



వేంపల్లె, మేజర్ న్యూస్: కార్మికుల హక్కులను సాధించుకొనేందుకు కార్మికులు అందరూ పోరాటాలు కోసం ఐక్యంగా కలిసి రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజ నేయులు పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజ నేయులు ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నట్లు చెప్పారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని అన్నారు. కార్మిక, కర్షక ఐక్యతతోనే సమసమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ, దస్తగిరి, బుజ్జీ, సిద్దయ్య, జమాల్‌బాష చలపతి, కిట్టయ్య, బాబా, సుబ్బారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను సత్కరించిన తులసిరెడ్డి



వేంపల్లి, మేజర్ న్యూస్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు వేంపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన ప్రకాశం,గంగమ్మ అను పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ కార్మికుని స్వేదం వెలకట్టలేనిది అన్నారు. మానవ నాగరికత ప్రస్థానం అంతా కార్మికుల కష్టంతోనే అన్నారు.పారిశుధ్య కార్మికులు చేసే సేవ తల్లి చేసే సేవకంటే ఎక్కువ అన్నారు. కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివేలమ్మ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రీ మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా (మాస్), అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, వేమయ్య, బద్రీ నాథ్,నాగ రాజు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# మే డే కార్మికుల దినోత్సవ వేడుకలు విజయవంతం : సిఐటియు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా మే డే కార్మికుల వేడుకలు విజయవంతం అయ్యిందని సిఐటియు పట్టణ గౌరవ అధ్యక్ష కార్యదర్శులు దాసరి.విజయ్ జి.ఏసుదాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో 36 మండలాల్లో జమ్మలమడుగు మైలవరం,పెద్దముడియం మండలలో సీఐటీయూ జెండాలు ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ర్యాలీ నిర్వహించి అనంతరం ఆటో స్టాండ్ వద్ద ముందుగా జెండా ఆవిష్కరణ ను అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు కే లక్ష్మీదేవి గారిచే, అలాగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న అనంతరం జమ్మలమడుగు లోని ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రఫిక్ భాష చే కేక్ కటింగ్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికవాడల్లో గ్రామాలలో పట్టణాల్లో, కార్మిక సంఘాలను రాష్ట్ర ప్రభుత్వాలు 8గంటల పని దినాన్ని కాల రాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.8గంటల పని,8గంటల విశ్రాంతి,8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాల రాయడం దుర్మార్గమని చెప్పారు.12గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగాప్రతి




కార్మికుడికి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని చేశారు. కార్మికులందరికీ పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేశారు కార్మికుల హక్కుల కోసం అందరూ కలిసికట్టుగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక శ్రమ దోపిడిని పోరాటం ద్వారానే అరికట్టాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ.వినయ్ కుమార్ ,అబ్రహం , రవి , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు అధ్యక్ష , కార్యదర్శులు బాగ్యమ్మ ,కే.లక్ష్మీదేవి మరియు పట్టణ సీఐటీయూ అనుభందం ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు , శానిటేషన్ వర్కర్లు ,బీసీ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా మేడే కార్మికుల దినోత్సవం



పులివెందుల మేజర్ న్యూస్ పులి వెందుల పట్టణంలోని స్థానిక అంబకపల్లి రోడ్‌లో ఉన్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వెల్ఫేర్ భవనంలో గురువారం మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమం డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.అశోక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడే కార్మిక దినోత్సవం రోజు ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయని కార్మికులకు సేవదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతోందని వారు తెలిపారు. కార్య క్రమంలో 1104 యూనియన్ ప్రెసిడెంట్ ఎం.పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం సెక్రెటరీ ఎం.వి. సుదర్శన్, జి.గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమ్‌చంద్ర ట్రెజరీ ఏ.ఆర్. రత్నం, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరం నందు ఉచిత చదరంగం వేసవి శిక్షణ శిబిరం



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు నందు ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు మే ఒకటో తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు 40 రోజులపాటు ఉచిత చదరంగం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి పెద్ది సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యా ర్థులకు చదరంగం ఆటలో మెలకువలను జాతీయ క్రీడాకారులు వెంకటరమణ సుదర్శన్ ఆధ్వర్యంలో శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు ఈ చదరంగం శిక్షణ కార్యక్రమం వల్ల పిల్లలలో మెదడు వికాసం అత్యంత చురుకుగా పనిచేస్తుందని తెలిపారు చదరంగ ఆట సాంప్రదాయ విద్య అని తెలిపారు ఈ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాతాజీలు హైమావతి సుగుణ చంద్రిక తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శిగా రామసుబ్బారెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లె పంచాయతీ కార్యదర్శిగా రామసుబ్బారెడ్డి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌ను కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కలిసి వేంపల్లె పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో పాటు కార్యదర్శిని నియమించాలని కోరారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు పంచాయతీ కార్యదర్శిని నియమించాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి లేఖా రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేల్ నుండి వేంపల్లెకు బదిలీ అయిన రామసుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టుతానని పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. రామసుబ్బారెడ్డికి వైసీపీ నేత పద్మా రాజ్ కుమార్ శాలువతో సత్కరించారు.

## హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషాకు అభినందనలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని తెలుగు ందేశం పార్టీ ప్రాంతీయ కార్యాలయం నందు సింహాద్రిపురం మండల టీడీపీ మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైనటువంటి షేక్. మహబూబ్ భాషాకి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతు మన రాయలసీమ నుండి పులివెందుల తెలుగుదేశంలో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవాలందిస్తున్న మహబూబ్ భాషాకి రాష్ట్ర హజ్ కమిటీ లో పదవి ఇవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నజీర్ సాబ్, వెల్డింగ్ భాషా,వెల్డింగ్ జాఫర్, మాబాషా, సెక్షవల్లి, మాబు షరీఫ్ పాల్గొన్నారు.



## ఘనంగా మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం

కలసపాడు మేజర్ న్యూస్: ప్రపంచ కార్మికుల దినోత్సవం సంద ర్భంగా గురువారము సిపిఐ కలస పాడు మండల సమితి ఏఐటి యుసి ఆధ్వ ర్యంలో ఘనంగా మేడే వేడు కలు నిర్వహించారు. కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లీ రమణారెడ్డి, మాట్లాడుతూ నేటి సమా జంలో అట్టడుగున ఉన్న పేదలు కూలీలు రైతులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వాలు మరు తున్నయె. గాని పేదల గురించి ప్రభుత్వాలు అమలు పదకాల వల్ల పేదలకు న్యాయం జరగడం లేదని పేద బడుగు వర్గాలను సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలనే విషయంలో పాలక ప్రభు త్వాలు పేదల పక్షాన నిలిచి అభివృద్ధి వైపు ముందుకు సాగాలని యస్‌టీ యు నేత పిలుపు ఇచ్చారు. కార్యక్ర మంలో ఎస్‌టీయూ ప్రతినిదులు మధ్యాహ్నం భోజన కార్మికులు స్కూల్ ఆయాలు వాచ్ మన్లు రైతు సంఘం నాయకుడు గాజులపల్లి రమణారెడ్డ దళిత హక్కు ల పోరాట సమితి నాయకులు సగిలి రాయప్ప మాట్లాడుతూ నేటి సమా జంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పదంగా ముందుకు సాగా లని ఆశాభావం వ్యక్తంచేశారు పలు వురు నాయకులు కార్యకర్తలు యువ త పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## చికాగో ఉద్యమ స్ఫూర్తితో చెలరేగుతాం

### ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్



కమలాపురం మేజర్ న్యూస్ కార్మిక వర్గ శ్రమదోపిడితో సంపన్న వర్గాలకు మేలు చేస్తున్న పాలక ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలని కార్మిక చట్టాలను కుదిస్తూ హక్కులను కాల రాస్తే చికాగో ఉద్యమ స్ఫూర్తితో చెల రేగుతా మని ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ అన్నారు గురువారం కమలాపురం స్థానిక అడ్డరోడ్డు వద్ద గల అంబేద్కర్ సర్కిల్లో మేడే సందర్భంగా ఏఐటీయూసీ జండా ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మేడేఅంటే కార్మికుల బలమైన చరిత్రకు, వారు సాగించిన పోరాటాలకు, సాధించిన విజయాలకు గుర్తుగా పాటించే ఓ జ్ఞాపకదినం. ఈ రోజు మనం నిలబడి ఉన్న పునాది, గతంలో కార్మికుల పోరాటాల వల్లనే ఏర్పడింది. 8 గంటల పని వేళలు, కనీస వేతనం, భద్రత, సెలవులు, సంక్షేమయి దానధర్మాల ద్వారా వచ్చినవి కావు కార్మికుల స్వేదం, రక్తం,త్యాగాల ద్వారా సాధించబడ్డాయి. వృద్ధి ఫలాలు కేవలం కొద్ది మందికే పరిమితమవుతున్నాయి. కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి జి నాగేశ్వరరావు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు ఏరియా నాయకులు అనిత రాణి వరలక్ష్మి సారమ్మ విజయ ఏఐవైఎఫ్ నాయకులు సంజీవ్ పాల్గొన్నారు

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు, దాడులా! హేయమైన చర్య

### పీసీసీ సభ్యులు అన్వర్ డిమాండ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని ప్రభుత్వాలను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డిని హౌస్ అరెస్టు చేసి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు అన్వర్ పోరుమామిళ్లలో ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాల క్రితం రాష్ట్రంలో టిడిపి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉండి అమరావతిని ఢిల్లీని తలదన్నె రాజ ధానిలా నిర్మిస్తామని మట్టి, నీరు తీసుకువచ్చి శంకుస్థాపన చేసి మరలా పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు హంగు ఆర్భాటాలు చేస్తూ అదే పాట పాడడం హాస్యాస్పదంగా ఉందని, ఈ అంశాన్ని ప్రశ్నించినందుకు అరెస్టులు చేస్తారా ! అని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం కాశ్మీర్ రాష్ట్రం, పహె ల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని, కట్టుదిట్టమైన భద్రత లేనందునే దాడి జరిగిందని, అంతటి సమస్యాత్మక ప్రాంతమైన కాశ్మీర్‌లో భద్రత ఎందుకు తక్కువగా ఉందని, ప్రశ్నిస్తూ భారతీయ ఐక్యతను విభజించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి ప్రశ్నలు అడిగినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేయడం హేయ మైన చర్య అని పేర్కొన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చి,ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని, ఆంధ్ర రాష్ట్రానికి సంజీవని అయినటువంటి "ప్రత్యేక హెూదా" ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: 139మేడే సందర్భంగా మైలవరం మండలం నందు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచ వ్యాప్తంగా కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందూ,ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు.దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు, ఎల్ఐసి,బిఎస్ఎన్ఎల్, విశాఖ ఉక్క సంస్థలున్నిం టినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను సంకనేత్తుకొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నా యని ఆరోపించారు.కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం తగదన్నారు.అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐతో కూడిన సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండయ్య సంజీవ రాయుడు దాసు లక్ష్మీనారాయణ మోహన్ నాగన్న ఓబయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 4న గ్రామదేవత గంగమ్మ జయంతి



రాజుపాళెం,మేజర్ న్యూస్: భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచిన ఆర్కటవేముల గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత పాత గంగమ్మ జయంతి ఉత్సవాలు ఈ నెల 4న ఆదివారం నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు ప్రతి ఏటా లాగే గ్రామ దేవత గంగమ్మకు జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అదేరోజు ఉదయం 6గంటలకు అభిషేకం, కుంకుమార్చన మొదలైన పూజా కార్యక్రమాల తో పాటు, ప్రసాదం పంపిణీ చేస్తారుగంగ జయంతి రోజున పెద్ద ఎత్తున భక్తులు అమ్మ వారిని దర్శించుకుని గ్రామ దేవత కృపకు పాత్రులు కావాలని కోరారు రాత్రి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# కార్మికుల డిమాండ్ల సాధనలో వైఎస్సార్టీయుసి ముందుంటుంది



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కార్మికుల డిమాండ్ల సాధనలో వైఎస్సార్టీయుసి ముందుంటుందని వైఎస్సార్టీయుసి నియోజకవర్గ అధ్యక్షులు ఖాజా పీర్ అన్నారు. గురువారం కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా స్థానిక వసంతపేట లోని వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ నందు వైఎస్సార్టీయుసి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం, వారి న్యాయ పరమైన డిమాండ్ల సాధనలో వైఎస్సార్టీయుసి కార్మికుల పక్షాన పోరాటాలకు ముందుంటుందని వివరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సాన బోయిన శేఖర్ యాదవ్, కడప జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ పాతకోట వంశీ ధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు షేక్షావలి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి మహేష్, జిల్లా సెక్రెటరీలు బాలాజీ, అక్బర్ బాషా, వైఎస్ఆర్సిపి అంగన్వాడి అధ్యక్షురాలు గజ్జల కళావతి, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం

## కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

## పొన్న శివయ్య ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారాల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య పిలుపు నిచ్చారు. 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్టీపీపీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటలు వ్యక్తిగత జీవితం కోసం 1886 పోరాడి సాధించుకున్న దినమే మేడే అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలను కేంద్ర ప్రభుత్వం కళా రాస్తుందన్నారు ఇప్పటికే 44 చట్టాలను రద్దు చేసి 4 చట్టలుగా చేసి కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమం, గుర్తింపు కనుమరుగు అవుతున్నాయన్నారు కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఒప్పంద ప్రాతిపదికపై పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు, నైపుణ్యం, విద్యార్హత, అను భవం కలిగిన వారిని నైపుణ్యం కలిగిన కార్మికులుగా గుర్తించాలన్నా రు. వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఒప్పంద కార్మికులందరికీ ప్రభుత్వ ఉత్తర్వులు 129 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు మరో వైపు విద్యుత్ శాఖలో దాదాపు 10 వేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉండడంతో పని భారం పెరుగుతుందని వెంటనే ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. విద్యుత్ ప్రవేటీకరణను ఆలోచనను విరమించుకోవాలన్నారు లేక పోతే కార్మికుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి. ప్రాంతీయ కార్యదర్శి రమణయ్య వైస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. జి.మహేశ్వరరెడ్డి. 327 ప్రాంతీయ అధ్యక్షులు. రవిశేఖర్ రెడ్డి. వైస్సార్స్ సింగం. మహేశ్వరరెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి. స్టాఫ్ అండ్ వర్క్స్ యూనియన్ జెన్ కో కార్యదర్శి గంగాధర్, కాంటాక్ట్ లేబర్ వింగ్. రాష్ట్ర కార్యదర్శి శేఖర్, ప్రాంతీయ కే. ఓబులేసు, అధ్యక్షులునూన్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా, జెన్ కో కార్యదర్శి రాము,ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, సాంబ శివారెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ శివన్నకుమార్ పాల్గొన్నారు

### అమరావతి పునఃప్రారంభానికి

# వల్లూరునుంచి తరలిన బస్సు..

**వల్లూరు మేజర్ న్యూస్**

అమరావతి పునః ప్రారంభానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు మండలం నుంచి గురువారం రాత్రి పొదుపు సంఘాల మహిళలతో బస్సు బయలుదేరి వెళ్లింది అమరావతికి వెళుతున్న ఈ బస్సును మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాహశీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, ఏపీఎం పూర్ణిమ జెండా ఊపి ప్రారంభించారు, పొదుపు సంఘాల మహిళలతో పాటు వెలుగు సీసీలు అమరావతికి బయలుదేరి వెళ్లారు, రాత్రి వారికి అక్కడే భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు..

# ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం పెంచుకోండి

## మండల వ్యవసాయ అధికారి జి.పి.ఓబులేసు



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ గురువారం నాడు పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు గ్రామంలో మండల వ్యవసాయం అధికారి జి.పి. ఓబులేసు ఆధ్వర్యంలో 200లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేయించడం జరిగింది. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేసే రైతు నాగ భాస్కర్ వేసిన మల్లె తోటను పరిశీలించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుంది అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఇ.ఓ గంగాధర్ రెడ్డి, రెడ్డి భాను యూనిట్ ఇంచార్జి చెన్నారెడ్డి హాజరు కావడం జరిగింది.

# మే డే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద మే ఒకటి 139వ మే డే సందర్భంగా కలసపాడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతన జెండాను ఆవిష్కరించి సిఐటియు నాయకులు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ న ప్రభుత్వాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు అంగన్వాడి ఆశ వర్కర్ వీఆర్ఏ మేటి సంఘం నాయకులు కార్మికలు పిలుపునిచ్చారు ప్రపంచ కార్మికుల దినోత్సవం 139 పురస్కరించుకొని ఆల్ ఇండియా సిఐటియు నాయకులు సిపిఎం సగిలి గురయ్యా ఆధ్వర్యంలో మేడేను పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి భార్గవి సిఐటియు జెండాను ఎగర వేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం గురయ్య మాట్లాడుతూ ఈరోజు 139వ మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి ఈరోజున కార్మికుల శ్రమను దోచుకుంటున్న అనేక ప్రభుత్వాలు వారి శ్రమకు తగ్గిన జీతాలు వారికి అందటం లేదు శ్రమనుదోచుకుంటున్న పరిస్థితి కనిపిస్తుంది ఈరోజు నా అంగనవాడి ఆశ వర్కర్ వారికి మాటలతో కచ్చపుచ్చో మాటలతో బానిస విధానాలకు వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికుల హక్కుల కోసం హరీష్ నగరంలో జరిగిన అసువులు బాసిన కార్మికుల రక్తం నుండి ఏర్పడినదే ఈ ఎర్రజెండా అని వారు గుర్తు చేశారు గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను గురించి మళ్లీ కార్పొరేట్లకు ఖర్జనాళాల్లో కార్మికులను బానిసలు చేసే ప్రయ త్నాలు ఉమ్మరం చేస్తుందని ఈనాడు కార్మికుల అతను హక్కుల కోసం ఓ పోరాటాక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాల్సిన దుస్థితి ఉన్నదని మరోవైపు కార్మికులను కులం పేరుతో మతం పేరుతో ఐక్యం కాకుండా విడదీసే ప్రయత్నాలు పాలకవర్గాలు చేస్తున్నాయని వీటన్నిటిని గుర్తించుకొని ఎప్పటికప్పుడు ఈ గూటిలో రాజకీయాలకు బలికాకుండా మన భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం మన హక్కుల సాధన కోసం కార్మిక వర్గాలు ఐక్య ఉద్యమాలకు రాజ లేని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఇదే రోజున సిపిఎం లో పనిచేస్తున్న సీనియర్ కామ్రేడ్ ప్రవీణ్ కుమార్ కొద్ది కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో ఉన్న ప్రవీణ్ కుమార్ చనిపోయిన వార్త తెలియగానే పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేని పరిస్థితిలో ఆయనకు కొద్దిసేపు మౌనం పాటించడం జరిగింది దీనిలో పాల్గొన్నటువంటి వారు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు అంగనవాడి రత్నమ్మ రాజేశ్వరి కుమారి మానవ హక్కుల రాజు ఆవాజ్ కమిటీ నాగూర్ వలి హుస్సేన్ పీరా సుబ్బరాయుడు కార్మికులు పాల్గొన రూ

# సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ ఇక లేరు



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు సిపిఎం శాఖ కార్యదర్శి ప్రవీణ్ మృతి సిపిఎంకు తీరంలోని లోటు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కలసపాడు శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గురువారం ఉదయం మృతి చెందారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్వేష్ మండల నాయకులు గురువయ్య కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జక రయ్య సిపిఎం జెండాను ప్రవీణ్ మృతదేహా నికి కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్వేష్ మాట్లాడుతూ కలసపాడు మండలంలోని ప్రజా సమస్యల పైన నిరంతరం పని చేసే వారు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళన పోరాటాలు ధర్నాలో రూపంలో చేసేవారన్నారు మండలంలో అవినీతి పట్ల కూడా పత్రికలలో ఎండగట్టే వారన్నారు కార్మిక సమస్యల పైన కనీస వేతనాల కోసం హక్కుల కోసం ఆందోళనలు ధర్నాలు చేసే వారన్నారు ప్రవీణ్ మృతి కలసపాడు ప్రజలకు కూడా తీరనిలోటని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాగూర్ వల్లి చంద్రశేఖర్ వైయస్సార్ మండల్ నాయకులు బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన అరటి రైతులను ఆదుకోనున్న వైసీపీ అధినేత జగన్

## 630 మందికి రూ. 1.30 కోట్ల పరిహారాన్ని డీడీల రూపంలో అందిస్తాం

## మెడికల్ కాలేజీ వైయస్సార్ పేరును తీసివేసి కూటమి ప్రభుత్వం రాక్షసానందం

## కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో గంజాయి రవాణా విస్తృతం : జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అకాల వర్షాలు,ఈదురు గాలులు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం అని గతంలో ప్రకటించాడని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన లేఖల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాల వల్ల లింగాల మండలంలో చోటు చేసుకున్న ఉద్యాన పంటల నష్టానికి రైతులకు పరిహారం ఇచ్చేందుకు వైసిపి అధినేత ఎస్ జగన్ మోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. 630 మంది రైతులకు హెక్టార్ కు 20 వేల చొప్పున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పరిహారం ఇచ్చేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదం తెలిపారు. ఈ పరిహారానికి సంబంధించిన త్వరలోనే ఆయా గ్రామాల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో రైతులందరికీ డీడీలు అందేలా చూస్తాం అని, 630 మందికి రూ. 1.30 కోట్ల పరిహారాన్ని డీడీల రూపంలో అందజేస్తున్నాము అంటూ కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోవాల్సిన అవసరం ఉందని, తన బాధ్యతను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, 26 కోట్లతో అరటి రైతుల కోసం వైసిపి ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ని ఏర్పాటు చేసింది,కానీ దాని వినియోగంలోకి తీసుకురావడంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విఫలమైంది, పులివెందుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఏంటో అర్థం చేసుకోవచ్చు, ఈ కోల్డ్ స్టోరేజ్ని వినియోగంలోకి తీసుకొచ్చి ఉంటే ధరల స్థిరీకరణకు అవకాశం ఉండేది,ధరల స్థిరీకరణ జరిగితే రైతుకు ప్రయోజనం కలిగేది,గత నెలలో అరటి ధర ఓ మోస్తారు గా ఉండేది, ఇప్పుడు అరటి ధర పడిపోయి రైతుకు గిట్టుబాటు కావడం లేదు,పులివెందులలో 30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది,దాన్ని వినియోగంలోకి తీసుకురావడం, మెడికల్ కాలేజ్ నిర్మించి 50 సీట్లు మంజూరు అయ్యేలా వైసీపీ ప్రభుత్వం చేస్తే,వచ్చిన సీట్లను వద్దని రాసి పంపించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిది, 6 సార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా, కడప నుంచి నాలుగుసార్లు ఎంపీగా, రెండుసార్లు సీఎంగా గెలిచి, పులివెందుల ను అభివృద్ధి చేస్తే ఇప్పుడు మెడికల్ కాలేజీకి ఆయన పేరును తీసివేసి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుంది, మెడికల్ కాలేజీ మెయిన్ గేట్ కు ఉన్న వైఎస్ఆర్ పేరు తొలగిస్తారేమో కానీ ఈ ప్రాంత ప్రజల్లో ఆయనకున్న స్థానాన్ని అయితే చెరిపి వేయలేరు,చెయ్యని పనులు చేసినట్లు చెప్పుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, ఏ పని ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసు, గండి క్షేత్రంలో 26 కోట్లతో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న చిన్న చిన్న పనులు చేయలేక అసంపూర్తిగా వదిలేసింది,కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో గంజాయి రవాణా విస్తృతంగా పెరిగిపోయింది, వైసీపీ ప్రభుత్వం మద్యపానాన్ని కట్టడి చేస్తే,ఈ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా వీధికి ఒక మద్యం షాపును తెరిచిందని కోటి ప్రభుత్వం పై ఎంపీ అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో పులివెందల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సింహాద్రిపురం మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,లింగాల మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసు రెడ్డి పేర్కొన్నారు. 27వ డివిజన్‌లో గురువారం ఉదయం పెన్షన్‌దారులకు ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం డివిజన్లో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ పడితే అక్కడ చెత్త, చెదారాలు వేసి, వ్యాధులు కొని తెచ్చుకోకూడదని, చెత్తను చెత్త బండ్లకు ఇవ్వాలని స్థానిక ప్రజలకు సూచించారు. అంటు రోగాలు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మాసాపేట కూడలిలో చేస్తున్న సేవలకు గాను పారిశుద్ధ్య కార్మికులను దృశ్యాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# కార్మికుల పక్షపాతి టిడిపి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కార్మికుల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పులయ్య, టిడిపి పట్టణాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు నంద్యాల ఆనంద భార్గవ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయం దగ్గర టిఎన్టీయుసి ఆధ్వర్యంలో టిఎన్టీయుసి జెండా ఎగరేసి కేక్‌కట్ చేసిన కార్మికులు, టిడిపి నాయకులు మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం అభివృద్ధి ప్రయోజనాలు జరిగినాయి అంటే ఒక తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, కౌన్సిలర్ కమల్, జిలాన్, నాయకులు పోసా భాస్కర్, మీగడ చంద్ర, మాజీ కౌన్సిలర్లు కామిశెట్టి బాబు, గంజికుంట ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, టీఎన్టీయుసి జిల్లా అధికార ప్రతినిధి దేశం రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ శంకరయ్య, కార్మిక నాయకులు హుస్సేన్ సాహెబ్, అబ్దుల్ కలాం, మైనార్టీ నాయకులు బాబా, బీటెక్ బాషా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు సుబ్బరాయుడు, రహమాన్ పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎంఈఓ చంద్రశేఖర్, చౌడయ్య



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు లోని రేడియన్స్ హైస్కూల్ ప్రాంగణంలో 2024-25 పదవ తరగతి పాసైన విద్యార్థులకు అభినందన సభ కరస్పాండెంట్ దస్తగిరి నిర్వహించారు. చంద్రశేఖర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి నుండి బయలుదేరే సమయం కాలేజీ నుంచి వచ్చే సమయాన్ని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారుఈ సమావేశంలో పెద్దముడి యం ఎంఈఓ చౌడయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమని తెలియజేశారు అలాగే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి వచ్చారని చెప్పారు.మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ఆ చదువును మీరు ఇంకా కష్టపడి చదవాలని తెలియజేశారు. హిందీ పండిత్ బికారి సాహెబ్ హిందీ పాటలతో చదువు గురించి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ హర్షద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ చింతకుంట సురేంద్ర, విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు అండ సీఎం సహాయ నిధి



కడప రూరల్ మేజర్ న్యూస్: పేదలకు అండ సీఎం సహాయ నిధి అని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి పేర్కొన్నారు. ద్వారక నగర్ లోని ఆమె నివాసంలో గురువారం సీఎం సహాయ నిధి నుండి విడుదలైన రూ, 33,36,013 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను 202 మంది లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై, మెరుగైన వైద్యం చేయించుకుని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు, ఆర్థిక సహాయం సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అన్నారు.

# మానవతా దృక్పథంలో వై.వి.యూ ఉద్యోగులు

## తోటి ఉద్యోగి ఆకస్మిక మరణంతో కుటుంబానికి ఆర్థిక చేయూత




పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ యోగివేమన విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ అధ్యాపకుడు డా. శివప్రసాద్ ఇటీవల గుండెపోటు తో ఆకస్మిక మరణం చెందటంతో ఆయన కుటుంబానికి విశ్వవిద్యాలయ సహచర అధ్యాపకులందరూ, కలిసి ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా శివప్రసాద్ పిల్లలకు సాయంగా స్వచ్ఛందంగా రూ 52,000 సమకూర్చి ఆర్థిక సాయాన్ని..శివప్రసాద్ కుమార్తె బి వెంకట శివ మనోజ్ఞ పేరిట వై.వీ.యూ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను మనోజ్ఞ,,అమె తల్లి ఎం. ప్రతిమకు అందించారు. చక్కగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ భార్య కూతురు విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉద్యోగికి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం చేసిన అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి , డా తుమ్మలూరు సురేష్ బాబు ,ఎం నాగార్జున రెడ్డి, డా శీలం రవి, డా ఎస్ఖాజా పీర్, చదలవాడ వెంకటేష్, డా.వై.హరిబాబు, డా.సి.రాజశేఖర్, భైరవపోగు ఈరప్ప, టి. వీర కుమార్ రెడ్డి,డా. పి. వినోద్ కుమార్, ఎం శ్రీకాంత్, బోయ చిన రాయుడు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, బిషప్‌లు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ప్రజలకు వైద్యరంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, చెరగని చిరు నవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తున్న శ్రీపూజ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కొమ్మినేని షెనాయ్ డాక్టర్ కొమ్మినేని లతాదేవిల ఏకైక పుత్రిక డాక్టర్ పూజ వివాహ మహోత్సవానికి కడప, నెల్లూరు, ఖమ్మం బిషప్‌లు పాల్ ప్రకాష్, ఎండి ప్రకాష్, సగిలి ప్రకాష్, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జడ్పీటీసీలు సత్యనారాయణరెడ్డి, ముత్యాల ప్రసాద్ , సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి పోరుమామిళ్ల మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ , మాజీ జెడ్పిటిసి శారదమ్మ, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు గారు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎందరో బలిదానాల ఫలితమే మేడే



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కార్మికులు, ఉద్యోగులు ఇప్పుడు అనుభవిస్తున్న ఈ ఎనిమిది గంటల పని దినం, సెలవులు, పెన్షన్, పీఎఫ్, వైద్య రాయితీలు, సమ్మె హక్కు అన్నీ కార్మికులు పోరాటం ద్వారానే సాధించుకున్నారు. ప్రస్తుతం ఈ మేడే ను కొంత మంది కార్మికులు, చిరుద్యోగులు మాత్రమే జరుపుకుంటున్నారు. ఈ పెట్టుబడిదారీ విధానం లో వేతనం ఎక్కువగా ఉన్న శ్రామికులను కార్మికులు అని కాకుండా ముద్దుగా ఉద్యోగులు అని పిలవబడుతున్నారు. ఇది శ్రామికులను విడదీసే ఒక కుట్ర. ఈ ఉద్యోగులు కూడా తాము శ్రమ చేసే వారమే అని, శ్రమ చేసే వారంతా శ్రామికులమనే విషయాన్ని పూర్తిగా మరచిపోయారు. రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖ, సాఫ్ట్, హార్డ్ వేర్ ఇంకా ముఖ్యంగా మీడియా ఇంకా ఇతరత్రా శారీరక,మేధో శ్రమలు చేసే శ్రామికులు తాము శ్రామికులు, కార్మికులు అనేది పూర్తిగా మరచిపోయారు. మేడే అనేది నామ మాత్రంగానే జరుగుతోంది. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను అనుభవిస్తూ మేడేను జరుపుకోకపోవడం కడు శోచనీయం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఈ శారీరక, మేధో శ్రామికులందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పటికైనా ప్రతి శ్రామిక ఉద్యోగి మేల్కొని ఐక్యంగా పోరాటం చేస్తే మరిన్ని హక్కులు సాధించవచ్చు. పులివెందులలో గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు మేడే నాడు సిఐటియు పతాకా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న సిఐటియు నాయకులు సలీమా, సుధా తదితరులు పాల్గొన్నారు.

## లింగాల ఐటిఐలో 2025-26 అడ్మిషన్లు ప్రారంభం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ ఐ. శేషారెడ్డి తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థుల కోసం ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, కోపా కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఐటిఐ,చేరాలనే విద్యార్థులు, ఈ అవకాశం సద్వినియం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు www.iti.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. చివరితేది మే 24 .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ,ప్రిన్సిపల్ ఐ, శేషారెడ్డి అన్నారు.

## డిఈ రమణారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో వైసిపి నాయకులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో పార్నపల్లె రోడ్ లో రాచమల్లు ఫంక్షన్ హాల్ లో గురువారం పులివెందుల హౌసింగ్ డిఈ రమణారెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి డి ఈ రమణారెడ్డి ప్రత్యేక ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటు చిన్నప్ప పులివెందుల టౌన్ ప్రెసిడెంట్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కోడి లు డి ఈ రమణ కు దుషాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమేనని,పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని వైయస్ మనోహర్ రెడ్డి ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయం పై బిజెపి నాయకుల దాడి అప్రజాస్వామిక, పిరికిపంద చర్య

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ 30 వ తేది బుధవారం నాడు విజయవాడ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై,పీసీసీ అధ్యక్షురాలుపై,కాంగ్రెస్ నాయకులపై కొందరు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోడి గుడ్లతో,టమాటాల తో దాడి చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 94,సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిలో సచివాలయం, అసెంబ్లీ,రాజ్ భవన్,హైకోర్టు, రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభు త్వానిదే అన్నారు.కానీ 11 సంవత్సరాలు అయినా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.ఈ అంశాన్ని ప్రస్థావిస్తే కాంగ్రెస్ నాయకులపై కోడిగుడ్లతో దాడి చేస్తారా?2015 అక్టోబర్ 22 న విజయదశమి నాడు పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ఉద్దండ రాయుని పాలెం వద్ద రాజధాని అమరావతికి శంఖుస్థాపన చేశారు. పనులు జరగ లేదు.10 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి. చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు మే 2 వ తేదీన మళ్ళీ శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ విషయాన్ని ప్రస్థావించినందులకు కాంగ్రెస్ నాయకులపై టమోటాలతో దాడి చేస్తారా? రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాధి నేతలనే తరిమి కొట్టిన కాంగ్రెస్ పార్టీ కొందరు బిజెపి నాయకుల తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు బెదిరి పోదని తులసి రెడ్డి అన్నారు.

**సింహాచలం దుర్ఘటన విషాదకరం**

పరమ పవిత్ర పుణ్య క్షేత్రం సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా బుధవారం గోడ కూలి 7 మంది భక్తులు చనిపోవడం విషాదకరం, బాధాకరం అని తులసి రెడ్డి అన్నారు.మానవ వైఫల్యం వున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. విచారణ కమిటీ నివేదిక అందిన వెంటనే కారకులపై తగు చర్యలు తీసుకోవాలి.గత కొంత కాలంగా దేవాలయాల వద్ద వరుస సంఘటనలు జరుగుతున్నాయి.తిరుమల కల్తీ నెయ్యి,తిరుపతి తొక్కిసలాటలో 6 మంది చనిపోవడం, టిటిడి గోశాలలో గోవులు చనిపోవడం, కాశీనాయన క్షేత్రంలో కట్టడాలు కూల్చడం, ఇప్పుడు సింహాచలంలో గోడ కూలి ఏడుగురు చనిపోవడం ఇలా అనేక దుస్సంఘటనలు జరిగాయి ఇవి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి సూచించారు.

## సమగ్ర కులగలను చేస్తామని కేంద్ర ప్రకటన శుభ పరిణామం బీసీ రమణ

బద్వేల్ టౌన్ మేజర్‌న్యూస్ : భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలు అడుగుతున్న ప్రధాన డిమాండ్ సమగ్ర కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శుభపరిణామం, అన్ని రంగాలలో బీసీల జనాభా దామాషా ప్రకారం వాటా దక్కుతుంది, మేంఎంతో మాకుఅంత అనే నినాదాన్ని ఇకనుండి విస్తృతంగా బిసి వర్గాలలోకి తీసుకెళ్దాం,ఇంతవరకు చట్టసభల్లోకి వెళ్ళని బీసీ కులాలకు లబ్ధి చేకూడుతుంది. అదేవిధంగా గత 4 సం. నుండి ఫుల్ టైంగా మేము చేస్తున్న బీసీ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాము. మీరిస్తున్న ప్రోత్సాహమే ఉద్యమాలకు ఉత్సాహం, ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామని బీసీ చైతన్య సమితి వ్యవస్థాపకులుబీసీ రమణ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రామదాసు కలిసిన పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్



పులివెందుల మేజర్ న్యూస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామదాస్‌ని పులి వెందుల కాంగ్రెస్ ఇంచార్జి కలవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గురు వారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరానియోజకవర్గ ఎమ్మెల్యే రామ దాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అనంతరం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అమీన్‌పేరు దర్గాలో రామదాస్, వారి కుటుంబానికీ ప్రత్యేక ప్రార్ధనలు చేయిం చిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్‌ఇన్ చార్జి మూలం రెడ్డి ధ్రువకుమార రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శివమోహన్‌రెడ్డి, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్‌సలావుద్దీన్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మేనా రిటీ సెల్ ప్రధానకార్యదర్శి కమల్‌బాషా, నగర నాయకులుఅమీద్ పాల్గొన్నారు.



## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పదవి విరమణలో టిడిపి శ్రేణులు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని స్థానిక పార్నపల్లె రోడ్డులో ఉన్న రాచమల్లు ఫంక్షన్ హాల్ నందు హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. చప్పిడి రమణ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని డి.ఈ కి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, రాష్ట్ర టిఎన్‌టియూసి అధి కార ప్రతినిధి నల్లగారి. భాస్కర్ రెడ్డి, కంభల్లే. గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, పదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవి తం గడపాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కార్యక్రమానికి బయలుదేరిన బస్సులు



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేడు పునర్ పునర్ ప్రారంభించనుండడంతో కడప నుండి అమరావతికి ప్రత్యేక బస్సులు బయలు దేరాయి. బయలుదేరు బస్సులకు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి అద్భుతంగా నిర్మాణం కానుందని, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే ప్రజా రాజధాని, రాష్ట్ర చరిత్రను మేలిమి మలుపు కానుందని అన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తే సహించం : సిఐటియు

**కడప సిటి, మేజర్‌న్యూస్ :** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతాం సిఐటియు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా కడప నగరంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించిన నాయకులు. కడప సిటీ మేజర్ న్యూస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తే సహించమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ తెలిపారు గురువారం సాయంకాలం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి కోటిరెడ్డి సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ సెవెన్ రోడ్స్ మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ సభ జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ కార్మికులను దోపిడీ చేసి సంపన్న వర్గాలకు దోచిపెట్టె పాలక ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు.సంపద సృష్టిలో భాగస్వామ్యం అవుతున్న కార్మిక వర్గాన్ని దోపిడీ చేసి సంపన్న వర్గాలైన కార్పొరేట్లకు దోచిపెట్టె పాలక ప్రభుత్వాలపై సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. 1886లో అమెరికాలో జరిగిన హెయ్‌మార్కెట్ పోరాటం నుంచి మొదలైన ఈ ప్రయాణం, ప్రపంచం నలుమూలల కార్మికుల ఐక్యతను, వారి హక్కుల కోసం సాగించిన ఉద్యమాలను ప్రతిబింబిస్తుంది. 8 గంటల పని వేళలు, కనీస వేతనం, భద్రత, సెలవులు, సంక్షేమయి దానధర్మాల ద్వారా వచ్చినవి కావు కార్మికుల స్వేదం, రక్తం,త్యాగాల ద్వారా సాధించబడ్డాయి. కానీ, ఈ రోజు మళ్లీ ఆ హక్కులు గాలికి వెళ్లిపోతున్నాయి. అందుకే మేడే అవసరం. ప్రతి తరం మళ్లీ మేలుకోవాల్సిన అవసరం ఉంది. కార్మిక ఖర్చులు తగ్గించేందుకు కాంట్రాక్ట్ వ్యవస్థలు, ఔట్‌సోర్సింగ్, ఆటోమేషన్‌ఇవి అన్నీ కార్మిక హక్కులను హరించడానికే. వృద్ధి పేరుతో దోపిడీ జరుగుతోంది. వృద్ధి ఫలాలు కేవలం కొద్ది మందికే పరిమితమవుతున్నాయి.భారతదేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని ఎదురుగా నిలబెట్టి దాడికి దిగింది. కార్మిక చట్టాలలో సమూల మార్పులు. 44 కార్మిక చట్టాలను కలిపి కేవలం 4 కోడ్‌లుగా




మార్చారు. ఇది కార్మిక హక్కుల తొలగింపుకు వేసిన న్యాయరూపి ప్యాకేజీ. వేతన భద్రత, ఉద్యోగ భద్రత, యూనియన్ హక్కుఇవన్నీ ప్రమాదంలో ఉన్నాయి. కార్మికులు సంపదను సృష్టిస్తున్నారు. ప్రైవేటీకరణకు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాడాలి. కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమం సాగించాలి.ప్రజల ఆస్తి ప్రైవేటు చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలి.సంక్షేమ కార్యక్రమాల పునర్నిర్మాణం కోసం ఒత్తిడి తేవాలి. అని ఆయన పిలుపునిచ్చారు ఈ ర్యాలీ ప్రదర్శనలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్ సీనియర్ నాయకులు ఐఎన్ సుబ్బమ్మ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రామ్మోహన్ కడప నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య తో పాటు ఐఎంఎల్ యూనియన్ నాయకుడు సుబ్బారెడ్డి మెడికల్ నాయకులు రామాంజనేయులు రెడ్డి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవి కంచపాటి తిరుపాల్ కార్మిక సంఘం నాయకులు కుమార్ స్వామి రెడ్డి మున్సిపల్ యూనియన్ నాయకులు కేశవ గోపి నాగరాజు కిరణ్ ప్రకాష్ తోపాటు అంగన్వాడీ ఆటో హమాలి పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొన్నారు

# ఘనంగా139 వ మే డే వేడుకలు : సిఐటియు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని మైదుకూరు రోడ్డు ఎమ్మార్వో ఆఫీసు వెనుక భాగాన, కరెంట్ ఆఫీసు నందు ,గవర్నమెంట్ హాస్పిటల్ ముందు , లారీ బ్రోకర్ ఆఫీస్ ముందు, బద్వేల్ రోడ్డు ఆటో స్టాండ్ ముందు జిబి నగర్ కాలనీ నందు రెండు చోట్ల సిఐటియు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు 139వ మే డే ఉత్సవాలు ప్రతి చోట జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్మికులు తమ 8 గంటల పనిదినాలు కోసం చికాగో నగరంలో పెద్ద ఎత్తున పోరాటంలోకి వచ్చి లక్షలాదిమంది వీరమరణం పొందారని, పెట్టుబడుదారులను యజమానులను ప్రభుత్వాలను గడగడలాడిం చి ఎనిమిది గంటల పని దినాలు సాధించడమే ఈ మేడే అని అన్నారు. మేడే అంటే కార్మికుల పండగని తెలిపారు. కార్మికుల పక్షాన ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరు చూస్తే దుర్మార్గంగా ఉన్నాయని, ఈ మధ్యకాలంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొని వచ్చి రైతులను, ఇటు కార్మికుల జీవనం పైన ఉక్కు పాదం మోపడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియా బేగం సిఐటియు నాయకులు మేరి ఓబులమ్మ బీబీ రవి ప్రసాదు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ కార్యదర్శి మహబూవలి విద్యుత్తు కార్మికులు ఈశ్వరు హుస్సేను శ్రీనివాసులు లారీ వర్కర్స్ జిలాని, భాష, భీమా, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ నాగేంద్ర వసంత చిలకమ్మా ధనుంజయ సాయి ఆటో డ్రైవర్ల సంఘం గురయ్యా భాష తిరుపతి విద్యుత్ రెగ్యులర్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ రెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు కాలరాసే 4 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

## మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడాలి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కార్మికులు పోరాడి సాధించు కున్న హక్కులు, 44 చట్టాలను కాలరాసేందుకు కార్పొరేట్ కంపె నీలకు ఊడిగం చేస్తూ కొత్తగా 4 కార్మిక చట్టాలను తీసుకువచ్చింది దీంతో, కార్మికుల గుర్తింపు, హక్కులు, భద్రత,సంక్షేమం, ఎనిమిది గంటల పని విధానం కనుమరుగవుతున్న ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని ఇటువంటి కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రామయ్య డిమాండ్ చేశారు గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో యర్రగుంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ప్రదర్శన నిర్వహించి మార్కెట్ యార్డ్ లో ఏఐటీయూసీ నాయకులు ఎమ్ వి సుబ్బారెడ్డి అధ్యక్షతన మేడే సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజ రైన బిరామయ్య మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని ఎనిమిది గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వ్యక్తిగత జీవితం అవసరం అని ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో పోరాడి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నామన్నారు అయితే ఎనిమిది గంటల పని విధానం నేడు ఎక్కడ కనిపించలేదని పది నుండి 14 గంటలు పనిచేస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారన్నారు. నిరుద్యోగాన్ని పెంచి పోషించడంతో కార్పొరేషన్ సంస్థలకు కారు చౌకగా శ్రామికులు దొరుకుతున్నారన్నారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ కనీస వేతనాలు 26,000 చెల్లించాలని చెప్పినప్పటికీ అమలు చేయలేదన్నారు సిమెంటు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు 13 సంవత్సరాల క్రితం ఇచ్చిన జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు ఈ జీవో ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలిని , విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని అనుభవం, నైపుణ్యం, విద్యార్హత కలిగిన వారికి గ్రేడ్లు మార్చాలని, అంగన్ వాడి, ఆశ , మధ్యాహ్న భోజన పథకంల లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వే లు ఇవ్వాలి అసంఘటిత కార్మికులు అయిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను సక్రమంగా భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగించాలి. గనులు,




పాలిష్ మిషన్‌లో పని చేసే కార్మికులు, రోజువారి కార్మికులు, ఆటో కార్మికులు, డ్రైవర్లు ఇతర కార్మికులుగా గుర్తించి వారి సంక్షే మానికి బోర్డును ఏర్పాటు చేయాలి. ఇతర శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వేజెస్ టెండర్ ఎంప్లాయ్ ఇతర పేర్లతో పని చేస్తున్న చిరు ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు మంజూరు చేయాలి ఇలా కార్మిక వర్గం అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతుంటే ప్రభుత్వం చూసి చూడనట్టు పట్టి పట్ట నట్లు ఉంటూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నది. ప్రజల చెమట చుక్కలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు, రైల్వే, విమాన యానం, బ్యాంకులు , ఎల్ఐసి, టెలికాం, ఉక్కు పరిశ్రమ, ఇతర పరిశ్రమలన్నింటిని కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తూ వస్తున్నది . ప్రైవేటీకరణ వ్యతిరేకంగా , కార్మిక హక్కుల కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష, జువారి యూనియన్ నాయకులు పివి రామయ్య, దాసరి రమణారెడ్డి, ఐసీఎల్ చిలంకూర్ నాయకులు ఎం శంకర్ వీఆర్ఏ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య , ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఎస్ రమేష్, గంగమ్మ, సరళ, సురేష్ శరత్, రాధాకృష్ణ,యర్రగుంట్ల ఐసిఎల్ నాయకులు ఎం. నారాయణరెడ్డి, బిఎం షరీఫ్, దానం, బ్రహ్మం రెడ్డి శివారెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

## ఆటో కార్మికులకు భద్రత కల్పించాలి – సిఐటియు




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మేడే సందర్భంగా కమలాపురం మండలంలోని కమలాపురం క్రాస్ రోడ్డు వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ , మాట్లాడాడుతూ ? మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు రాష్టంలో ప్రభుత్వ ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేట్ ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలని రుణాలను రద్దు చేసి కార్మికులను నేరుగా ప్రభుత్వమే తీసుకొని రెగ్యులర్ గా లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ డానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరి శ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సులను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రూట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నాయకులు , దాదా పీర్ , ముక్తియార్ గంగాధర్ రెడ్డి ,రమేష్ బాబు ,షరీఫ్ శామీర్ రమణ ,ప్రవీణ్ ,మదన గోపాల్ ,హమీర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.